తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో పడిపోయిన నీటిమట్టం



జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం కాలువలకు నీటిని విడుదల చేసేందుకు మరో రెండు రోజుల సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. పులిచింతల ప్రాజెక్టు నుంచి ఈనెల ఒకటో తేదీనే నీటిని విడుదల చేశారు. కృష్ణానదిలో నీరు అడుగంటడంతో ప్రకాశం బ్యారేజీ వద్దకు ఈ నీరు చేరేందుకు కొంత ఆలస్యం జరుగుతోంది. శుక్రవారం సాయంత్రానికి బ్యారేజీ వద్ద ఐదడుగుల నీటిమట్టం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. అక్కడ నీటి మట్టం ఏడు లేదా ఎనిమిది అడుగులకు చేరితేనే కాలువలకు నీటిని విడుదల చేసేందుకు అవకాశం ఉంటుందని అధికారుల మాటగా ఉంది. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం పెరిగితే వారం రోజులపాటు కాలువలకు నీటిని విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు. సుమారుగా రెండు వేల క్యూసెక్కుల నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే విడుదల చేస్తామని ఈ నీటితో జిల్లాలోని తాగునీటి చెరువులను నింపుతామని అధికారులు అంటున్నారు.

- ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటిమట్టం ఐదడుగులు
- ఏడడుగులకు చేరితేనే కాలువలకు వదిలే అవకాశం
- జిల్లాలో 266 తాగునీటి చెరువులు
- శివారు ప్రాంతాల్లోని తాగునీటి చెరువులను నింపేందుకు అధికారులు చర్యలు తీసుకునేనా?

రెండ్రోజుల్లో..

శివారు ప్రాంతాలకు తాగునీరు విడుదల

(ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం) : పులిచింతల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసినా ప్రకాశం బ్యారేజీ వద్ద కనీసం ఎనిమిది అడుగుల మేర నీరు నిల్వ ఉండటానికి మరో రెండ్రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రకాశం బ్యారేజీ నుంచి నీటిని నిల్వచేసినా ఈ నీరు శివారు ప్రాంతాలకు చేరేందుకు ఒకటిన్నర రోజుల సమయం పడుతుంది. శివారు ప్రాంతాలకు నీరుచేరి కాలువల్లో నీటిమట్టం పెరగటానికి మరోరోజు సమయం పడుతుందనీ, ఆ తర్వాతనే బ్రాంచి కాలువల ద్వారా తాగునీటి చెరువులకు నీటిని విడుదల చేస్తామని నీటిపారుదల, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం బందరు, కేఈబీ కాలువల షట్టర్లు ఎత్తి ఉంచారు. కాలువల్లో ఉన్న మురుగునీరు బయటకు పోగొట్టి, తాజా నీటిని చెరువుల్లో నింపాల్సి ఉంది. ఇందుకు ఒకపూట సమయం పట్టే అవకాశం ఉంది.

266 చెరువులు నింపితేనే..

జిల్లాలోని మచిలీపట్నం, కృత్తివెన్ను, బంటుమిల్లి, దివి మండలాల్లోని తాగునీటి చెరువుల్లో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో రక్షిత మంచినీటి పథకాలు పనిచేయని స్థితికి చేరుకున్నాయి. నీటివనరులు అందుబాటులో లేకపోవటంతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. కాలువలకు నీరు విడుదలైతే జిల్లాలోని 266 తాగునీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపాల్సి ఉంది. ఆరు రోజుల పాటు కాలువలకు నీటిని విడుదల చేస్తామనీ, తాగునీటి చెరువులను నింపుకోవాలనీ అధికారులు సూచిస్తున్నారు. తాగునీటి చెరువుల్లోకి కాలువల్లో ఉన్న నీటిమట్టాన్ని బట్టి నీటిని నింపుకోవాలనీ, అనంతరం మోటార్లు, ఆయిల్ ఇంజన్ల ద్వారానైనా పూర్తిస్థాయిలో నింపాల్సి ఉందనీ చెబుతున్నారు. జిల్లాలోని అన్ని తాగునీటి చెరువులను నింపేందుకు ఏర్పాట్లు చేశామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెబుతున్నారు. కేఈబీ కాలువ ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంలోని గ్రామాలతోపాటు, బందరు రూరల్ మండలంలోని సగం గ్రామాలకు తాగునీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ గ్రామాలన్నీ సముద్రతీరానికి అత్యంత సమీపంలో ఉన్నాయి. తీర ప్రాంతంలోని తాగునీటి చెరువులకు ఎంతమేర, ఎన్నిరోజులపాటు నీటిని విడుదల చేస్తారు? ఎప్పటికి ఈ గ్రామాల్లోని చెరువులను నింపుతారు? అనేది ప్రశ్నార్థకంగా మారింది. బంటుమిల్లి కెనాల్ ద్వారా బంటుమిల్లి, కృత్తివెన్ను తాగునీటి చెరువులను నింపాల్సి ఉంది. ఈ ప్రాంతంలో ఇప్పటికే తాగునీటి చెరువులు పూర్తిస్థాయిలో అడుగంటాయి. అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించి శివారు ప్రాంతాలకు నీటిని చేరేలా చూడాల్సి ఉంది.

'తరకటూరు' నీటి మట్టం 2.5 మీటర్ల

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెడన మున్సిపాలిటీ, బందరు, గూడూరు మండలాల్లోని 120 గ్రామాలకు తాగునీటి వనరుగా ఉన్న తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో శుక్రవారం నాటికి 2.5 మీటర్లకు నీటిమట్టం చేరింది. ఈ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు సామర్థ్యం 5.5 మీటర్లు. అయితే సగానికి సగం నీరు తగ్గిపోయింది. 8వ తేదీ సాయంత్రానికి గానీ తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పక్కనే ఉన్న బందరు కాలువకు తాగునీరు వచ్చే అవకాశం లేదు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో 1800 మిలియన్ లీటర్లను నింపాల్సి ఉంది. రోజుకు 270 మిలియన్ లీటర్లను నింపేలా మోటార్లు ఏర్పాటు చేశారు. కనీసంగా ఏడు రోజులపాటు నీటిని విడుదల చేస్తేనే ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నింపే అవకాశం ఉంటుంది.

500 క్యూసెక్కులు విడుదలైతేనే చెరువులు నిండేది

బందరు కాలువలకు సంబంధించి 500లకుపైగా క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తేనే తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులను నింపేందుకు నీరు సరిపోతుంది. బందరు కాలువకు వచ్చే నీటిని విద్యుత్ మోటార్లతో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోని మళ్లిస్తే దిగువ ప్రాంతాల్లోని తాగునీటి చెరువులకు పూర్తిస్థాయిలో నీరు వెళ్లని పరిస్థితి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను నింపేందుకు అధికారులు ఏ తరహా చర్యలు తీసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది.

ప్రకాశం బ్యారేజీకి 3వేల క్యూసెక్కులు విడుదల

విజయవాడ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం బ్యారేజీకి 3వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ నుంచి విడుదల చేశారు. శుక్రవారం రాత్రికి బ్యారేజీకి చేరుకుంది. బ్యారేజీ తూర్పు, పశ్చిమ కాల్వలకు తాగునీటి అవసరాల కోసం విడుదల చేయాలని ప్రభుత్వం కేఆర్‌ఎంబీకి కొద్దిరోజుల క్రితం లేఖ రాసింది. సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నందున అన్ని కాలువల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని జలవనరుల శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాగర్ నుంచి పులిచింతలకు వచ్చిన తర్వాత అక్కడి నుంచి ప్రకాశం బ్యారేజీకి చేరుకుంటుంది. మొత్తం 3వేల క్యూసెక్కుల నీరు వచ్చిన తర్వాత ఏయే కాల్వకు ఎంతెంత మొత్తంలో నీటిని విడుదల చేయాలో నిర్ణయిస్తారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీలో 1.68 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. జూన్‌లో వర్షాలు కురిసే వరకు ఈ నీటితోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుంది.



కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డి.కె.బాలాజీ

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం

- నూతన కలెక్టర్ డి.కె.బాలాజీ
- జిల్లాలోనే తొలి పోస్టింగ్

మచిలీపట్నం, ఏప్రిల్ 5 : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. కలెక్టర్‌గా శుక్రవారం రాత్రి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పండుగ లాంటివనీ, జిల్లాలోని అధికారుల సహకారంతో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామనీ అన్నారు. ఐఏఎస్ అధికారిగా జిల్లాలోనే తన తొలి పోస్టింగ్ పొందాననీ, జిల్లా భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉందని అన్నారు. అందరి సహకారంతో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు జేసీ గీతాంజలి శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ రమేష్, బందరు ఆర్డీవో ఎం.వాణి, ఉయ్యూరు ఆర్డీవో రాజు, డ్వామా పీడీ సూర్యనారాయణ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కుటుంబసభ్యులతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన వారి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.

కదిలిన మున్సిపల్ శాఖ

- రికార్డుల పరిశీలనకు ప్రత్యేక అధికారుల బృందం రాక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గుడివాడ : 'మ్యుటేషన్ పేరుతో మింగేశారు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం గుడివాడకు డిపార్టుమెంట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు, రీజనల్ డైరెక్టర్ రాజమండ్రి నుంచి ప్రత్యేక అధికారులు విచారణ నిమిత్తం వస్తున్నట్టు కార్యాలయవర్గాలు తెలిపాయి. ఎటువంటి చర్యలూ లేకుండా తాను చూసుకుంటానని రెవెన్యూ అధికారులకు వైసీపీ నాయకుడు హామీ ఇచ్చినట్టు సమాచారం. వైసీపీ నాయకుడు అభయమిచ్చినా మున్సిపల్ రెవెన్యూ వర్గాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అధికారుల బృందం రాకతో ఏం చేయాలో అని మల్లగుల్లాలు పడుతున్నారు. అసలు పేరు మార్పు రికార్డులను తారుమారు చేయాలా.. లేదా వాటిని గల్లంతు చేయాలా? అనే కుట్ర సాగుతున్నట్టు వినికిడి. ఇప్పటికే రికార్డులను మాయం చేశారని కార్యాలయవర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) : 6-25 (శని)
సహర్ (ఉదయం) : 4-38 (ఆది)

భజనచంద్రపై వేటు

- డీపీఓ బాధ్యతల నుంచి జయచంద్ర అవుట్
- ఇన్‌చార్జిగా యాదవ్



జయచంద్ర

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ప్రభుత్వ అధికారి అయి ఉండి.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అధికార పార్టీకి వీరభజన చేస్తున్న ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) జయచంద్ర గాంధీపై వేటు పడింది. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి అధికార పార్టీకి ప్రచారం చేస్తున్న జయచంద్రగాంధీని డీపీఓగా బాధ్యతల నుంచి తప్పించాలని జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు నిర్ణయించారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి డీపీఓగా డ్వామా ఏపీడీ యాదవ్‌ను నియమించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆర్డర్స్ ఇచ్చేందుకు డీఆర్‌ఓకు, కలెక్టర్ ఢిల్లీరావు శుక్రవారం నోట్‌ఫైల్ పంపారు. డీఆర్‌ఓ నుంచి తదుపరి ప్రక్రియ పూర్తి కాగానే.. డీపీఓ జయచంద్ర గాంధీకి ఆర్డర్స్ వస్తాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా డీపీఓ జయచంద్ర గాంధీ తన ప్రవర్తన మార్చుకోకపోవటంతో ఎంసీసీ ఉల్లంఘనల కింద కలెక్టర్ ఢిల్లీరావు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

వైసీపీకి వీరవిధేయుడిగా.

డీపీఓగా బాధ్యతలు స్వీకరించింది మొదలు జయచంద్ర గాంధీ అధికార పార్టీకి స్వామి భక్తిని చాటారు. జిల్లాకు డీపీఓగా రావటానికి కారణమైన జగ్గయ్యపేట వైసీపీ ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు రుణపడి ఉంటానని ఎంపీడీఓలు, ఈఓపీఆర్‌డీల గ్రూపులలో పోస్టులు చేయటం కలకలం సృష్టించింది. పలు వాట్సాప్ గ్రూపులలో అధికార పార్టీకి అనుకూల ప్రచారం చేశారు. కోడ్ అమల్లో ఉన్నా అధికార పార్టీ స్వామిభక్తిని చూపిస్తూ వస్తున్నారు. వాట్సాప్ డీపీలలో ముఖ్యమంత్రి జగన్ బొమ్మలను పెట్టుకుంటున్నారు. డీపీఓ జయచంద్ర గాంధీ వ్యవహారాలు జిల్లా యంత్రాంగానికి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో కూడా కలెక్టర్ ఢిల్లీరావు డీపీఓ పోస్టులపై సున్నితంగా తలంటుపోశారు. అయినా కలెక్టర్ ఆదేశాలను కూడా ఆయన బేఖాతరు చేస్తూ రాజకీయ పలుకుబడిని ప్రదర్శిస్తున్నారు. తన పద్ధతి మాత్రం మార్చుకోవటం లేదు. తనకున్న అధికార పార్టీ మద్దతుతో రానురానూ జిల్లా యంత్రాంగాన్ని కూడా ఖాతరు చేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న ఢిల్లీరావు వెంటనే అతనిని విధుల నుంచి తప్పించాలని నిర్ణయించి డీఆర్‌ఓకు నోట్‌ఫైల్ పంపారు.

దేవదాయ శాఖ భూములకు రక్షకులు కావాల్సిన అధికారులే భక్షకులుగా మారుతున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములు ఆక్రమించుకుంటున్నా కాసులకు కక్కుర్తిపడి ఆక్రమణదారులకు కొమ్ముకాసేలా రికార్డులను తారుమారు చేస్తున్నారు. వేలం పాటల నిర్వహణలో సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయల ఆదాయానికి గండికొడుతున్నారు. పోరంకిలోని వసంత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి దేవస్థాన భూముల్లో అదే జరుగుతోంది.

శఠగోపం..!

- పోరంకి వసంత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఆలయ భూముల్లో గోల్‌మాల్
- ఆక్రమణదారుల చెరలో 15 ఎకరాలు..
- 7.75 ఎకరాల వేలంలోనూ చేతివాటం
- దేవదాయ శాఖ ఆదాయానికి భారీగా గండి

నా ఇష్టం వచ్చినట్టు నిర్వహిస్తా.. : సుబ్బారెడ్డి, ఈవో

వేలంపాట తన ఇష్టం వచ్చినట్టు నిర్వహిస్తానని, తనను అడిగే అధికారం ఎవరికీ లేదని ఈవో సుబ్బారెడ్డి అన్నారు. ఈ భూమి వేలానికి కమిషనర్ లేదా ఇతర అధికారుల అనుమతి ఉందా అని ప్రశ్నిస్తే తన వద్ద ఏమిలేదని, అధికారుల వద్దే ఉన్నాయన్నారు. భూమి బహిరంగ వేలంపాటకు నిబంధనలు పాటించారా అని ప్రశ్నించగా, అన్నీ పాటించామని ముక్తసరిగా సమాధానమిచ్చారు.

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : పోరంకిలోని వసంత వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి దేవస్థానాలకు సుమారు 15 ఎకరాలు ఉంది. ఈ భూమిని పలువురు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. ఈ ఆక్రమణలను అరికట్టాల్సిన అధికారి అయిన ఈవో సదరు ఆక్రమణదారులతో కుమ్మక్కై, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. పోరంకి భూముల వద్ద జంగాలమాన్యం సుమారు 10 ఎకరాల 54 సెంట్లను సుమారు 100 మందికి పైగా ఆక్రమించుకున్నారు. మరో 3 ఎకరాల 35 సెంట్ల భజంత్రీల మాన్యాన్ని సుమారు 10 మందికి పైగా ఆక్రమించుకున్నారు. తాడిగడప వంతెన సమీపంలో ఉన్న 96 సెంట్ల భూమిని ఆరుగురు ఆక్రమించుకున్నారు. వీటిపై న్యాయస్థానాల్లో దేవదాయ శాఖకు అనుకూలమైన తీర్పులు వచ్చినా ఆక్రమణదారుల నుంచి దేవాలయ భూములను స్వాధీనం చేసుకోవడానికి ఈవో మీనమేషాలు లెక్కిస్తున్నారు.

వేలంలో నిబంధనలకు పాతర

ఆక్రమణలో ఉన్న భూములు పోనూ ప్రస్తుతం ఈ ఆలయాలకు పోరంకిలో మరో ఏడు ఎకరాల 75 సెంట్ల మెట్ట భూమి ఉంది. ఈ భూమికి బహిరంగ వేలంపాట నిర్వహించడంలో ఈవో సుబ్బారెడ్డి నిబంధనలు పాటించలేదు. ఈ ఏడాది మార్చి 26న ఏడెకరాల 75 సెంట్లకు నిర్వహించిన వేలంపాటను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ భూములకు జరిగిన వేలంపాటలో ముగ్గురు రైతులు మాత్రమే పాల్గొనడం దీనికి నిదర్శనం. ముగ్గురు రైతులు కూడా ముందే ఈవోతో మిలాఖత్ అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ముగ్గురు రైతుల్లో తలశిల శివశేఖర్‌బాబు అనే రైతు ఏడెకరాల 75 సెంట్లను ఏడాదికి రూ.3 లక్షలకు పాడుకున్నట్లు ఆలయ సిబ్బంది చెబుతున్నారు. ఈ వ్యవహారంలో ఈవో, మరో అధికారిణి సదరు పాటదారుడితో కుమ్మక్కై దేవస్థానం ఆదాయానికి సుమారు రూ.12 లక్షల పైచిలుకు గండి కొట్టారని పోరంకికి చెందిన రైతు డి.సతీశ్ ఆరోపిస్తున్నారు. వేలంపాట నిర్వహించడానికి అనుసరించాల్సిన నిబంధనలేవీ ఈవో పాటించలేదని ఆరోపించారు. వేలం నిర్వహిస్తున్నట్లు పోరంకిలో బహిరంగ చాటింపు వేయించాల్సి ఉన్నా అలా చేయలేదు. గ్రామ సచివాలయం వద్ద కనిపించీ కనిపించనట్టుగా ఒక కరపత్రం అంటించి వేలంపాట మమ.. అనిపించారు. వేలంపాటలో ఎక్కువ రైతులు పాల్గొనేలా ఈవో వ్యవహరించి ఉంటే.. సదరు భూమికి ఏడాదికి రూ.8 లక్షల వరకూ పాడుకునేందుకు చాలామంది రైతులు సిద్ధంగా ఉన్నారని, ఈ లెక్కన దేవదాయ శాఖకు రూ.12 లక్షల పైచిలుకు గండికొట్టారని రైతులు చెబుతున్నారు. కాగా, వేలం నిర్వహణకు ముందస్తుగా దేవదాయ శాఖ కమిషనర్ అనుమతి తీసుకోవాల్సి ఉన్నా అది లేకుండా బహిరంగ వేలంపాట నిర్వహించారని సతీశ్ ఆరోపిస్తున్నారు. దేవదాయ శాఖ కమిషనర్ స్పందించి దేవాలయాల ఆదాయాన్ని పెంచేలా ఏడెకరాల 75 సెంట్ల భూమికి మళ్లీ వేలంపాట నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.



వసంత వేణుగోపాలస్వామి ఆలయం

గుడివాడ మున్సిపల్ ఆఫీస్



నాడు అక్రమం.. నేడు సక్రమం!

నాడు అక్రమం .. నేడు సక్రమం అయింది. పురపాలక సంఘం పరిధిలో గతంలో అనేక కారణాలతో నిలిపివేసిన బిల్లులను తిరిగి చెల్లించేందుకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. ఇలా ఎలా అని మున్సిపల్ కార్యాలయ వర్గాలు తలలు పట్టుకుంటున్నాయి. పనులు సక్రమంగా జరగలేదని, రికార్డులు లేవని, కనీసం అగ్రిమెంట్ కూడా చేసుకోకుండా, ఇష్టానుసారంగా అధికార పార్టీ కాంట్రాక్టర్లకు పనులను అప్పగించారని అప్పట్లో మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్, కాంట్రాక్టర్ పాలంకి సారథిబాబు నిరసన తెలిపిన విషయం విదితమే. ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అనుచరుడు ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం.

- చక్రం తిప్పుతున్న వైసీపీ ముఖ్య నాయకుడు
- కాంట్రాక్టర్లు, మున్సిపల్ ఉద్యోగుల మిలాఖత్
- రికార్డుల్లేవు.. అగ్రిమెంట్లు లేవు.. ఎంబుక్‌లు లేవు..
- నిలిపివేసిన బిల్లుల చెల్లింపునకు రంగం సిద్ధం?

గుడివాడ : పురపాలక సంఘం పరిధిలో ఏ శాఖలోనైనా రూ.లక్ష పైబడిన ఏ పని అయినా బహిరంగ టెండర్ లేదా ఈ-టెండర్‌ను పిలిచి కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ చేసుకుని పనిని అప్పగిస్తారు. చేసిన పనిని ఎం.బుక్‌లో రికార్డు చేసి క్రమపద్ధతిలో బిల్లులు పెట్టాలి. కేవలం రూ.5వేలలోపు కంటింజెంట్ పనులు అయితేనే మున్సిపల్ కమిషనర్‌కు చెల్లించే అధికారాలుంటాయి. కానీ దీనికి పూర్తి విరుద్ధంగా గుడివాడ పురపాలక సంఘం పరిధిలో ఐదేళ్ల కాలవ్యవధిలో పనులను చేపట్టి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని బొక్కేశారు.

కంటింజెంట్ పనుల పేరుతో కోట్లు దోపిడీ

పురపాలక సంఘం పరిధిలో కేవలం నోటి మాటతో రూ.లక్షలోపు విలువ గల పనులను చేపట్టారు. ఎటువంటి టెండర్ ప్రకటన, నియమాలు, అగ్రిమెంట్‌లు లేకుండా పనులు చేపట్టినట్టు చూపి కోట్లాది రూపాయల బిల్లులు పెట్టారు. మున్సిపాలిటీలో చక్రం తిప్పే అధికార పార్టీ నాయకుడు, మున్సిపల్ ఉద్యోగులు కొందరు మిలాఖత్ అయి, అధికార పార్టీ కాంట్రాక్టర్ల సహాయంతో మున్సిపల్ నిధులను కొల్లగొట్టారని కొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. కరోనా విపత్తు కాలంలో రూ.2 కోట్ల మేర ఈ విధంగా గుట్టుచప్పుడు కాకుండా బొక్కేశారని సమాచారం.

బిల్లులు చెల్లించొద్దని గతంలో ధర్నా

2022-2023 ఆర్థిక సంవత్సరంలో 69 పనులకుగాను రూ.54.97 లక్షల కంటింజెంట్ బిల్లులను పెట్టారని, వాటిని చెల్లించవద్దని అప్పట్లో మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్, కాంట్రాక్టర్ పాలంకి సారథిబాబు మున్సిపల్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. దీంతో మున్సిపల్ అధికారులు అసలుకే మోసం వస్తుందని భావించి బిల్లుల చెల్లింపును నిలుపుదల చేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గుంటూరు, రీజనల్ డైరెక్టర్ రాజమండ్రిల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బిల్లుల చెల్లింపును నిలుపుదల చేయాలని మౌఖిక ఆదేశాలను ఇచ్చినట్టు మున్సిపల్ కార్యాలయవర్గాలు చెబుతున్నాయి.

బిల్లులు చెల్లించాలని కమిషనర్ ఆదేశాలు

ఏడాదిగా ఆగిపోయిన కంటింజెంట్ బిల్లులను చెల్లించాలని కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఆదేశాలిచ్చినట్టు కాంట్రాక్టర్లు బహిరంగ విమర్శలకు దిగారు. అన్నీ సక్రమంగా ఉండి, ఎంబుక్‌లలో రికార్డు చేసి, పనులు పూర్తైన వాటికి బిల్లులు చెల్లించకుండా ఏళ్లుగా తమను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. కేవలం కాగితంపై పనులు చేసినట్టు చూపి రూ.54.97 లక్షల బిల్లులను ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. అది కూడా కేవలం ఉన్నతాధికారుల నోటిమాటతో చెల్లించేందుకు అధికారులు సిద్ధపడటంతో కుంభకోణమయంగా మారిందని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.



వెండి నాగపడగలను ఆలయ ఈవోకి అందజేస్తున్న దాతలు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి బంగారు, వెండి ఆభరణాల బహూకరణ

మోపిదేవి, ఏప్రిల్ 5 : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి తెనాలికి చెందిన సాయి వెంకయ్య శిష్య బృందం బంగారపు ఉత్తర జంధ్యములు, విజయవాడకు చెందిన పొన్నూరి హరికిరణ్ కుటుంబసభ్యులు వెండి నాగ పడగ, మచిలీపట్నంకు చెందిన రామకృష్ణ సుబ్రహ్మణ్యేశ్వరరావు వెండి నాగ పడగలను బహూకరణగా అందజేశారు. శుక్రవారం వారు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 83 గ్రాముల బంగారంతో ప్రత్యేకంగా తయారు చేసిన రూ.5.50 లక్షల విలువ గల ఉత్తర జంధ్యముల లాకెట్‌ను ఈవో ఎన్.ఎస్.చక్రధరరావుకు అందజేశారు. 937 గ్రాముల వెండి నాగపడగ, 929 గ్రాముల మరో వెండి నాగపడగను ఈవోకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అధికారులు శేషవస్త్రాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 5 : సాంకేతిక విద్యతో పాటు విద్యార్థులు ప్రాథమిక, తార్కిక నైపుణ్యాలను కలిగి ఉండటంతో పాటు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని నూజివీడు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ డైరెక్టర్ ఎం.చంద్ర శేఖర్ అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 26వ వార్షికోత్సవ వేడుకలకు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కళాశాల టాపర్స్‌కు బంగారు పతకాలు, నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఈ ఏడాది డాక్టరేట్ సాధించిన అధ్యాపకులను సన్మానించారు. బెస్ట్ ప్రాజెక్టులకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ బెస్ట్ మెకానికల్ టీచర్ అవార్డు గ్రహీత, ప్రిన్సిపాల్ బుర్రా కరుణకుమార్‌ను సన్మానించారు. విద్యార్థులు, అధ్యాపకుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. కళాశాల కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణరావు, సహకార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ద్వారా రైల్వే జనరల్ టికెట్లు

» తొలుత 19 కౌంటర్లలో అమలు



రైల్వేస్టేషన్, ఏప్రిల్ 5 : విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, తెనాలిలోని 19 కౌంటర్లలో జనరల్ ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ద్వారా టికెట్లను పొందవచ్చు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు, త్వరితగతిన టికెట్లను పొందేందుకు పైలెట్ ప్రాజెక్ట్ కింద విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, తెనాలిలోని 19 కౌంటర్లలో క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు విజయవాడ రైల్వే డీఆర్ఎం కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. బుకింగ్ కౌంటర్లలో ఆయా స్టేషన్లలో ప్రయాణికుడు వెళ్లవలసిన గమ్యస్థానాలకు ఎంత ఛార్జీ అవుతుందనేది ఫేర్ రిపీటర్ సౌలభ్యం కూడా ఉంది. మొబైల్ పేమెంట్ యాప్ ద్వారా ప్రయాణికుడు ఛార్జీలు తదితరాలను నిర్ధారించుకుని క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బు చెల్లించవచ్చు. ఈ సందర్భంగా సీనియర్ కమర్షియల్‌మేనేజర్ వావిలపల్లి రాంబాబు మాట్లాడుతూ, క్యూఆర్ కోడ్ విధానాన్ని తొలిదశలో నాలుగు స్టేషన్లలో జనరల్ టికెట్ల కౌంటర్ల వద్ద అందుబాటులోకి తీసుకువచ్చామని, క్రమేణ డివిజన్‌లోని అన్ని ప్రధాన స్టేషన్లలోనూ ప్రవేశపెడతామని తెలిపారు. డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ మాట్లాడుతూ, జనరల్ టికెట్ ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండేందుకు క్యూఆర్ కోడ్‌ను ప్రవేశపెట్టినందుకు వాణిజ్య విభాగ సిబ్బందిని, అధికారులను అభినందించారు.




బుద్ధప్రసాద్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న జనసేన, బీజేపీ నాయకులు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : మండలి

అవనిగడ్డ, ఏప్రిల్ 5 : అవనిగడ్డ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ధ్యేయమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. జనసేన పార్టీలో చేరిన తర్వాత ఆయన పాత్రికేయుల సమావేశంలో పార్టీ ఎందుకు మారాల్సి వచ్చింది, తన లక్ష్యం గురించి వెల్లడించారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, సహజ వనరులు దోపిడీకి గురయ్యాయని, సాగునీరు అందక వేలాది ఎకరాల్లో పంటలు పండించుకోలేని దుస్థితి ఏర్పడిందని బుద్ధప్రసాద్ వివరించారు. సుదీర్ఘకాలం ఈ అంశాలపై పోరాటాలు చేశానని, పొత్తులో భాగంగా నియోజకవర్గ సమస్యలను దృష్టిలో ఉంచుకుని పవన్ కళ్యాణ్ తనను పార్టీలోకి ఆహ్వానించారని, దానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులు లభించటంతో తాను జనసేనలో చేరి ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలు తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తానని మండలి తెలిపారు. అందరినీ కలుపుకుని ఎన్నికలకు ముందుకు వెళ్తానని తెలిపారు. జనసేన టిక్కెట్ వచ్చిన సందర్భంగా మండలికి నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల నుంచి జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గద్దె పోరాట ఫలితమే కృష్ణా రిటైనింగ్ వాల్

» టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి



మాట్లాడుతున్న పట్టాభి, భవకుమార్, గద్దె అనురాధ

పటమట, ఏప్రిల్ 5 : తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఉద్యమ ఫలితంగా కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగిందని, దీనిపై బహిరంగ చర్చకు తామంతా సిద్ధంగా ఉన్నామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి, గద్దె అనురాధ, బొప్పన భవకుమార్‌లు సవాల్ విసిరారు. అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంపై వాస్తవాలను తెలియజేసే వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ, 2014-19 మధ్య చంద్రబాబు అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. 2019 తర్వాత అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. వైసీపీ తూర్పు ఇన్‌చార్జి అవినాశ్ నియోజకవర్గంలో ఏ విధమైన అభివృద్ధి చేయకపోగా, అంతా తానే చేశానని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. పార్టీలు మారడం దోచుకోవడం, దాచుకోవడమే ఆయన తత్వమన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రిటైనింగ్ వాల్ ఆవశ్యకతను వివరించిన గద్దె, 2015-16 సంవత్సరంలో ప్రారంభించి 2019 నాటికి 2.5 కిలోమీటర్ల మేర గోడ పూర్తిచేశారని గుర్తుచేశారు. మిగిలిన కొద్ది భాగాన్ని పూర్తి చేయడానికి వైసీపీ పాలనలో 150 ఇళ్లను తొలగించి, ఒక్కొక్క ఇంటికి రూ.5లక్షలు వసూలు చేసి అవినాశ్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. నిన్నటి వరకు గద్దె రామ్మోహన్ తన రాజకీయ గురువు అని చెప్పిన కేశినేని నాని, రిటైనింగ్ వాల్ మొత్తం జగన్ పూర్తి చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గద్దె అనురాధ మాట్లాడుతూ, దేవినేని అవినాశ్ తప్పుడు ప్రచారాన్ని తట్టుకోలేకే బొప్పన భవకుమార్ వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చారన్నారు. బొప్పన భవకుమార్ మాట్లాడుతూ, అవినాశ్ ఎమ్మెల్యేగా తనకు ఓటు వేయమని అడుగుతున్నాడే తప్ప, వైసీపీ ఎంపీకి ఓటు వేయాలని అడగటం లేదన్నారు.

ఏడు అసెంబ్లీ స్థానాలూ గెలుస్తాం

» విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)

» కూటమి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు



విజయవాడ, వన్‌టౌన్, ఏప్రిల్ 5 : ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలను గెలిచి చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్‌లకు కానుకగా ఇస్తామని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. శుక్రవారం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీడీపీ-బీజేపీ-జనసేన అభ్యర్థులు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు, జిల్లా అధ్యక్షులతో రామవరప్పాడు రింగ్ సెంటర్‌లోని హోటల్‌లో సమన్వయ సమావేశం జరిగింది. ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు అవసరమైన చర్యలపై



టీడీపీ-బీజేపీ-జనసేన సమన్వయ సమావేశంలో నేతలు

సమావేశంలో చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, మూడు పార్టీలు కలిసి ఒకే మాటమీద నిలబడి ఎన్నికలలో జగన్‌ను ఓడించి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలోను అభ్యర్థులను గెలిపించుకుని మోదీ, పవన్‌కల్యాణ్, చంద్రబాబునాయుడులకు కానుకగా ఇస్తామన్నారు. ఇందుకు సంబంధించి లోకల్ మ్యానిఫెస్టోను తయారు చేస్తున్నట్టు చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి మాట్లాడుతూ, జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేసాడన్నది ప్రజలకు బాగా తెలుసునన్నారు. ఏకపక్షంగా ప్రజలు అతడిపై తిరగబడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తిరోగమనంలో ఉన్న రాష్ట్రం పురోగమించాలంటే జగన్ గద్దె దిగాల్సిందేనన్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కాకుండా పోల్ మేనేజ్‌మెంట్ ఎలా చేయాలన్న దానిపై సమావేశంలో చర్చించామని తెలిపారు. ఎన్డీఏ కూటమి భవిష్యత్తు కార్యాచరణపై కూడా చర్చించినట్టు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, హై కమాండ్ ఆదేశాల మేరకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో సమన్వయ సమావేశాలు జరుగుతున్నట్టు తెలిపారు. ఎన్నికలకు 38 రోజుల సమయమే ఉందన్నారు. ఈ నెల 18వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించారన్నారు. బహిరంగ సభల నిర్వహణకు మూడుపార్టీల నుంచి అధినాయకుల రాకపై చర్చించామన్నారు. సోషల్ మీడియా ప్రచారంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఒక ఉమ్మడి మ్యానిఫెస్టోను తయారు చేస్తున్నట్టు దానిని త్వరలో శివనాథ్ విడుదల చేస్తారని తెలిపారు. ఏడు నియోజకవర్గాలకు సంబంధించి కూడా విడివిడిగా మ్యానిఫెస్టోలు వస్తాయని చెప్పారు. విధ్వంసకుడు జగన్‌రెడ్డిని తరిమికొట్టేందుకు మూడు పార్టీలు కంకణం కట్టుకున్నాయని చెప్పారు. జరగనున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకేనన్నారు. సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించినట్టు చెప్పారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, స్థానిక మ్యానిఫెస్టోలు, బహిరంగ సభల నిర్వహణపై చర్చించినట్టు తెలిపారు. తూర్పు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ, పేటీఎం బ్యాచ్‌తో టీడీపీ, ఎన్డీఏ మధ్య జగన్‌రెడ్డి చిచ్చు పెట్టి వివాదాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందని, ఇక ఎవరు ఎన్ని చేసినా ఎన్డీఏ గెలుపును ఆపలేరన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, ఎన్డీఏ అభ్యర్థులందరూ గెలిచేవిధంగా వ్యూహ, ప్రతివ్యూహాలు రూపొందించుకున్నట్టు చెప్పారు. ఎన్నికల తరువాత ఏపీ రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్నారు.

ఆగస్టు నుంచి ఒకటినే ఉద్యోగులకు జీతాలు

» కేశినేని శివనాథ్(చిన్ని)



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కేశినేని శివనాథ్, నెట్టెం రఘురామ్

విద్యాధరపురం, ఏప్రిల్ 5 : కొద్ది రోజుల్లో రాష్ట్రంలో వచ్చేది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వమని, ఇకపై ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) స్పష్టం చేశారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 'చంద్రబాబు గెలుపు-పెన్షనర్ల పిలుపు' కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే పెన్షనర్లు, ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు, వేతనాలు, అందజేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతినెలా వేతనాలు, పింఛన్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. బీఆర్టీఎస్ రోడ్డులో జరిగిన ఉద్యోగులు, పెన్షనర్ల ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేధావులు మౌనం వహిస్తే రాష్ట్రానికి శాపమని, ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్‌తో కలిసి పెన్షనర్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏపీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జేఏసీ ఛైర్మన్ జి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, మేధావులు మాట్లాడకపోతే రాష్ట్రం నాశనమవుతుందన్నారు. వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు చంద్రబాబునాయుడును సీఎం చేసేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. ఏపీ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు పి.గురవయ్య, మాట్లాడుతూ, 2019 తరువాత ఉద్యోగులు, పెన్షనర్ల పరిస్థితి చీకటిమయంగా మారిందన్నారు. అఖిల భారత పెన్షనర్ల సంఘం రాష్ట్ర విభాగం కార్యదర్శి పి.నాగరాజు, ఏపీఎన్జీవో సంఘం మాజీ కార్యదర్శి జి.విజయ్ కుమార్ చౌదరితో పాటు పెన్షనర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంపద సృష్టించే పార్టీలను బలపరచండి

» వల్లభనేని బాలశౌరి



మాట్లాడుతున్న ఉమ్మడి ఎంపీ అభ్యర్థి బాలశౌరి

గుడివాడ, ఏప్రిల్ 5 : వనరులను సొంత ప్రయోజనాల కోసం దోచుకుని యువత జీవితాలను నాశనం చేసిన వైసీపీకి బుద్ధిచెప్పి, భావితరాల మనుగడ కోసం సంపదను సృష్టించే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమికి అధికారం ఇస్తే దేశం, రాష్ట్రం పూర్తిస్థాయిలో యువతకు అందుబాటులోకి వస్తాయని మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో జనసేన, టీడీపీ, బీజేపీ ఆత్మీయ సమావేశంలో వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. గుడివాడలో రాజకీయ కోవిదులు పిన్నమనేని కోటేశ్వరరావు, రావి శోభనాద్రిచౌదరి, రావి వెంకటేశ్వరరావులతో తనకు మంచి సంబంధాలున్నాయన్నారు. గుడివాడలో అధికార పార్టీ స్థానికంగా విభేదాలు సృష్టించి ఐక్యతను దెబ్బతీసేందుకు అనేక కుట్రలు పన్నుతున్నదన్నారు. సమన్వయంతో పనిచేస్తే టీడీపీ కూటమి గెలుపు సులువే అన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ, ఐదేళ్ల వ్యవధిలో నియోజకవర్గంలో జరిగిన కొద్దిపాటి అభివృద్ధి బాలశౌరి వల్లేనని గుర్తు చేశారు. గుడివాడ అభివృద్ధి చెందాలంటే బాలశౌరిని గెలిపించాలన్నారు. తొలుత పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలశౌరిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బీజేపీ నాయకులు రామినేని వెంకటకృష్ణ, గుత్తికొండ శ్రీరాజబాబు, టీడీపీ నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

బందరులో బ్రహ్మరథం..

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 5 : మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు, టీడీపీ, బీజేపీ బలపరిచిన జనసేన మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి శుక్రవారం రాత్రి మచిలీపట్నం చేరుకున్నారు. ఆయనకు మాజీ మంత్రి, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, కొనకళ్ల బుల్లయ్య, బీజేపీ నాయకులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. మూడు స్తంభాల సెంటర్‌లోని వినాయకుడి గుడిలో బాలశౌరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోనేరుసెంటర్, రేవతీ, లక్ష్మీటాకీసు, జిల్లా పరిషత్, చిలకలపూడి, పరాసుపేట, నాయర్‌బడ్డీ, రామానాయుడుపేట, బుట్టాయిపేట, కోటావారితుళ్ల, జవ్వారుపేట, ఇనకుదురుపేట, చింతచెట్టు సెంటర్ల మీదుగా నాగపోతరావు సెంటర్‌కు చేరుకున్నారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ తదితరులు బాలశౌరికి హారతులిచ్చారు.



ర్యాలీలో బాలశౌరి, కొల్లు రవీంద్ర, రామకృష్ణ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

అధికారులు అప్రమత్తం కావాలి

» కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జేసీ గీతాంజలి శర్మతో కలిసి రిటర్నింగ్ అధికారులతో శుక్రవారం రాత్రి తన చాంబరులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటిలో 390 సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల వద్ద వెబ్‌క్యాస్టింగ్‌ను ఏర్పాటు చేసి పోలింగ్ సరళిపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల నియమావళి పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగదు, మద్యం, మాదకద్రవ్యాల రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టవంతం చేయాలని ఆదేశించారు. సీ-విజిల్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఏఎస్పీ జి.వెంకటేశ్వరరావు, ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమాచారశాఖ డీడీ బదిలీ

మచిలీపట్నం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సమాచారశాఖ డీడీ ఎం వెంకటేశ్వరప్రసాద్‌ను సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని, కమిషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి ఈనెల 4వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అదనపు పబ్లిక్ రిలేషన్ అధికారి ఎస్.శ్రీనివాసరావును జిల్లా సమాచారశాఖ డీడీగా అదనపు బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సమాచారశాఖ డీడీ బదిలీ ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయా, లేదా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల సమయంలో పని ఒత్తిడి అధికంగా ఉండగా, సమాచారశాఖలో సిబ్బంది, అధికారుల కొరత కారణంతో డీడీ బదిలీపై కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

పేర్నికి రాజకీయ సన్యాసం తప్పదు : బాలశౌరి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 5 : మచిలీపట్నం అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడిన పేర్ని నాని, ఆయన కుమారునికి బందరు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఎంపీ, మచిలీపట్నం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. మచిలీపట్నం టీడీపీ అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో బాలశౌరి మాట్లాడారు. అంబేడ్కర్ భవన నిర్మాణానికి, మసీదుల అభివృద్ధికి, బందరు డ్రెయినేజీ అభివృద్ధికి, భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారకభవన నిర్మాణానికి పేర్ని నాని తనకు అడ్డుతగిలారన్నారు. 2019లో నాని ఆస్తులు ఎంత, ఇప్పుడెంతో అందరికీ తెలుసన్నారు. జూన్‌లో ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత పేర్నినానికి రాజకీయ సన్యాసం తప్పదన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి, మెడికల్ కాలేజి ఏర్పాటుకు తన వంతు కృషి చేశానన్నారు. గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేశానన్నారు.తనను గెలిపిస్తే బందరు-రేపల్లె రైలు మార్గం నిర్మాణానికి, పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకుని వస్తానన్నారు. రోల్డుగోల్డు పరిశ్రమను అభివృద్ధి చేస్తానన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఎగుమతి చేసుకునేందుకు రైలుమార్గంతో పాటు గిడ్డంగులు ఏర్పాటు చేస్తామన్నారు. పట్టాభి స్మారక భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి గుడిమెట్ల సర్పంచ్




చందర్లపాడు, ఏప్రిల్ 5 : ఎన్నికల వేళ వైసీపీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన యాభై కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. చందర్లపాడు మండలం గుడిమెట్ల సర్పంచ్ అల్లే చిన్న సైదమ్మ శుక్రవారం రాత్రి తన అనుయాయులతో కలిసి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య సమక్షంలో టీడీపీలో చేరారు. అల్లే సైదమ్మ సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి ఎమ్మెల్యే సోదరులతో వివాదాలు తలెత్తుతూ వచ్చాయి. సైదమ్మ భర్త అల్లే కాటమరాజు గుడిమెట్ల పంచాయతీ సర్పంచ్‌గా 35 ఏళ్లపాటు పని చేశారు. బలమైన తన వర్గంతో వైసీపీకి షాక్ ఇచ్చారు. సుమారు యాభై కుటుంబాలకు చెందిన రెండు వందల మందితో ఆమె టీడీపీలో చేరారు. సైదమ్మ చేరికతో మండలంలోని పలు గ్రామాలలో బీసీలు టీడీపీ వైపు నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. సైదమ్మ తదితరులకు సౌమ్య టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు మేకల సుధాకర్ బాబు, ఉన్నం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన ర్యాలీపై నిఘా ఉంచండి

» వలంటీర్లకు డిప్యూటీ మేయర్ భర్త మెసేజ్

మచిలీపట్నం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని కుయుక్తులకు తెరతీస్తున్నారు. రాజీనామా చేసిన వలంటీర్లను కూడా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, టీడీపీ నాయకులు శుక్రవారం మచిలీపట్నంలో నిర్వహించిన ర్యాలీలో వైసీపీ నాయకులు ఎవరెవరు పాల్గొన్నారో తనకు తెలియజేయాలని మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భర్త శీలం బాబ్జీ వలంటీర్లకు శుక్రవారం వాయిస్ మెసేజ్ పెట్టారు. ర్యాలీలో వైసీపీ శ్రేణులు పాల్గొంటే వెంటనే పూర్తివివరాలతో తనకు సమాచారం ఇవ్వాలని సందేశం పంపారు. శుక్రవారం గంగులతోటలో ఇఫ్తార్‌విందు ఉందని వలంటీర్లంతా కుటుంబసభ్యులతో కలిసి విందుకు హాజరు కావాలని వాయిస్ మెసేజ్ పెట్టారు. ఈ విషయం బయటకు రావడంతో వైసీపీ నాయకుడి తీరుపై జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు ఈ అంశంపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



చెరకు తోటలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

చెరకుతోటలో మహిళ మృతదేహం

» మొండెం ఒకచోట, తల మరొక చోట

» అత్యాచారంపైనా ఆరా..

» సంచలనంగా మారిన ఘటన

తోట్లవల్లూరు, ఏప్రిల్ 5 : తోట్లవల్లూరు శివారు కలసమాలపల్లి(అంబేద్కర్ నగర్) వద్ద ప్రాథమిక పాఠశాల పక్కన చెరకుతోటలో శుక్రవారం కుళ్లి ఎముకలు బయటపడిన స్థితిలో మహిళ మృతదేహం గుర్తించారు. స్థానికుల సమాచారంతో సీఐ ఎం.కిశోర్‌బాబు, ఎస్సై పి.విశ్వనాథ్ ఘటనాస్థలానికి వచ్చి పరిశీలించగా మొండెం ఒకచోట, తల మరోచోట కనిపించాయి. మృతదేహం కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. 30-40 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళగా పోలీసులు గుర్తించారు. మహిళకు దుస్తులు, చెప్పులు, ఇతర ఆధారాలు ఏవీ ఘటనా స్థలంలో లభించలేదు. దీంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. అత్యాచారం చేసి చంపేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కుళ్లిపోవటంతో తలభాగాన్ని కుక్కలు లాగి ఉండొచ్చంటున్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరిస్తున్నారు. శనివారం ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం చేయిస్తామని ఎస్సై తెలిపారు. మహిళ మృతదేహం స్థానికంగా సంచలనం కలిగించింది.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

» డీపీవో జయచంద్ర విధుల నుంచి తొలగింపు

» నామినేషన్ల ప్రక్రియకు పక్కా ప్రణాళికలు : ఢిల్లీరావు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా.. ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి ఢిల్లీరావు హెచ్చరించారు. ఉల్లంఘనలకు పాల్పడిన జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) జయచంద్ర గాంధీని విధుల నుంచి తప్పిస్తున్నట్టు చెప్పారు. అధికారులు, ఉద్యోగులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నడుచుకోవాల్సిందేనని చెప్పారు. జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ప్రభుత్వ అతిథి గృహం సమాచార పౌరసంబంధాల శాఖ మీడియా సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లను ఢిల్లీరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ వంటి అంశాలతో పాటు జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ వరకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మార్చి 16వ తేదీ నుంచి ఇప్పటి వరకు రూ. 6.25 కోట్ల నగదు, మద్యం, బంగారం, వెండి, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులను సీజ్ చేయటం జరిగిందన్నారు. 4300 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయటం జరిగిందన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి 867 ఫిర్యాదులను స్వీకరించి వీటిలో 837 పైగా పరిష్కరించామన్నారు. రాజకీయ పార్టీల డోర్ టు డోర్ ప్రచారానికి, ర్యాలీలకు తక్షణం అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ప్రచారానికి అయ్యే ఖర్చును పార్టీల ఖర్చులో రాయటం జరుగుతుందని, ఏప్రిల్ 18 నుంచి జూన్ 4వ తేదీ వరకు అభ్యర్థుల ఖర్చులో రాయటం జరుగుతుందన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఫారం-6 కు సంబంధించిన చేర్పులకు అనుమతి ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఓటరుకు ఏ4 సైజుతో కూడిన ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 840 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల పరిశీలన ద్వారా పర్యవేక్షణ జరుపుతామన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బంది కోసం బస్సులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే పీవోలు, ఏపీవోలకు ఈనెల 13, 14 తేదీలలో మొదటి దశ, 29వ తేదీన రెండవ దశ శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లను అవసరానికి మించి 120 శాతం పైగా సిద్ధం చేశామన్నారు. 85 సంవత్సరాలు పైబడిన, అర్హులైన పీడబ్ల్యూడీ ఓటర్లు, హోం ఓటింగ్‌కు ఫామ్ 12డీలను ఈనెల 29వ తేదీలోగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ స్టాటిస్టికల్ సర్వేలన్స్ టీములు పూర్తి పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద సీఆర్‌పీఎఫ్, స్టేట్ పోలీసు, సివిల్ ఆఫీసర్లతో గట్టి నిఘా ఉంచామన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	290
చికెన్ స్కిన్‌లెస్	300

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.03

బోడెపై అసత్య ప్రచారాలు సహించం : రాజా

కంకిపాడు, ఏప్రిల్ 5 : అధికార పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌పై సోషల్ మీడియాలో అసత్య పోస్టింగులు పెడితే ఉపేక్షించేది లేదని కంకిపాడు మాజీ ఎంపీపీ దేవినేని రాజా హెచ్చరించారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఏడేళ్ల క్రితం కాల్‌మని కేసులో బోడె ప్రసాద్ ఉన్నారంటూ ఇప్పుడు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేసేందుకు అప్పటి విజయవాడ కమిషనర్ గౌతమ్ సవాంగ్‌తో కలిసి ప్రస్తుత అధికార పార్టీ చేసిన కుట్ర అని తేటతెల్లమైందన్నారు. అసత్య ప్రచారాలకు పాల్పడితే పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్ వందిపాటి ఇందిర, చెల్లి సంగీతరావు, సుధాకర్ పాల్గొన్నారు.

సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్‌రామ్

మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, ఏప్రిల్ 5 : సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కొనియాడారు. శుక్రవారం పోరంకి బీజేఆర్‌నగర్, పోరంకి టీడీపీ కార్యాలయం, యనమలకుదురుల్లో జరిగిన వేడుకల్లో బోడె పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి శంకరబాబు, కోయ ఆనంద్‌ప్రసాద్, కుర్రా నరేంద్ర, మొక్కపాటి శ్రీనివాస్, అనంతనేని ఆజాద్, వీరంకి కుటుంబరావు, శొంఠి శివరాంప్రసాద్, పాదాల ప్రభాకర్, వీరంకి కుటుంబరావు, బలగం నాగరాజు, కొండ, వెంకటేష్, సయ్యద్ షాహీనా, వండల రజిని, మల్లంపాటి విజయలక్ష్మి, వేమూరి ప్రసాద్, వినుకొండ రాజా, ఉయ్యూరు మహేష్, రవిచంద్ర పాల్గొన్నారు.

ఉయ్యూరు: జగ్జీవన్‌రామ్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం 15వ వార్డు కౌన్సిలర్ వరిమి నలోమి సంతోషి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కూనపరెడ్డి వాసు, బూరెల నరేశ్, జనసేన నాయకులు మేరుగ చినకోటయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఏజీఅండ్‌ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. కళాశాల ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, కార్యదర్శి పూర్ణచంద్రరావు, బాపిరాజు, వెంకటేశ్వరరావు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆర్డీవో డి రాజు పూలమాలవేసి నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు టీడీపీ కార్యాలయంలో టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేగిరెడ్డి పాపారావు,యనమదల వెంకయ్యారావు, గండేపూడి నితీష్‌కుమార్, గార్లపాటి రాజేశ్వరరావు, చెన్నుబోయిన నాగరాజు, గంగరాజు, అచ్చన వెంకటేశ్వరరావు, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని టీడీపీ నాయకులు దయాల రాజేశ్వరరావు, మందాది రవీంద్ర వేర్వేరు కార్యక్రమాల్లో కొనియాడారు. కె.సీతారాంపురం, వీరవల్లి, అరుగొలను, కానుమోలు, రంగన్నగూడెం గ్రామాల్లో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. కె.సీతారాంపురంలో టీడీపీ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు , చెన్నుబోయిన నాగరాజు, ప్రొద్దుటూరు గంగరాజు, అచ్చన వెంకటేశ్వరరావు, కంచనపల్లి రామరావు, సాంబశివరావు, బల్లా జగదీష్, మాయర రాజేష్, కాండ్రు అజయ్ కుమార్, చిరంజీవి, చౌటపల్లి భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు. వీరవల్లిలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మందాది రవీంద్ర, లంక అజయ్, జోజి ప్రతాప్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరుగొలనులో జేతా శేషుకుమార్, కానుమోలులో చెడుగొండి శివశంకర్, వీరవల్లిలో నందమూరి మురళీకృష్ణప్రసాద్, కోడెబోయిన బాబి, గూడపల్లి సుధాకర్, తొమ్మండ్రు జైరాజ్, కె.సీతారాంపురంలో చెన్నుబోయిన వెంకట మహాలక్ష్మి, బొకినాల బాబు తదితరులు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

ఉంగుటూరు : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీవో మహేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎన్.బసవయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● ముస్తాబాదలోని బాబూజగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు చోడవరపు వెంకటేశ్వరరావు మాదిగ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేఆర్ యూత్, గ్రామపెద్దలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



పోరంకి బీజేఆర్ నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బోడె ప్రసాద్



కోలవెన్నులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోడె వెంకట్రామ్



ఉయ్యూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు



బాపులపాడు టీడీపీ కార్యాలయంలో..



ముస్తాబాదలో ఎమ్మార్పీఎస్ నాయకుల నివాళి



దావాజీగూడెం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న యార్లగడ్డ

రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలి

టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి గన్నవరం అభ్యర్థి యార్లగడ్డ

గన్నవరం(ఉంగుటూరు), ఏప్రిల్ 5 : రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా వుండాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని దావాజీగూడెంలో శుక్రవారం ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని స్థానిక మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బీవీడీ ప్రసాద్, గొంది నరేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, జూపల్లి సురేష్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, మండవ అన్వేష్, అబ్బులాజీ, చీమలదండు శివరామకృష్ణ, షేక్ మహబూబ్, షేక్ బాషా, నెట్టెం అనిల్‌కుమార్, షేక్ మస్తాన్, అంజుమన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరిలో సోదరభావం పెంపొందించేందుకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ తెలిపారు. బొమ్ములూరు ఫ్యాక్టరీ ఆవరణలో శుక్రవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇజా జుల్‌ఫుల్లా అధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ హాస్పిటల్స్ ప్రతినిధి కోనేరు కోటేశ్వరరావు, అట్లూరి శ్రీనివాస్, వేగిరెడ్డి నాని, పాల్గొన్నారు. ఫ్యాక్టరీ ప్రతినిధులు ప్రతాప్, ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఇఫ్తార్ విందు ప్రార్థనల్లో పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్

కంటి వ్యాధులపై నేడు అవగాహన

పెనమలూరు, ఏప్రిల్ 5 : తల్లిదండ్రుల నుంచి వంశపారంపర్యంగా పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన కంటి వ్యాధులపై నేడు తాడిగడప ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రిలో అవగాహన కల్పించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సమీర నాయక్ తెలిపారు. వంశపారంపర్యంగా వచ్చే ఈ కంటి వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్ ఆప్టిక్ నరాల వంటి వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయని, ఇది దృష్టి లోపాలకు దారి తీస్తుందని తెలిపారు. ఇలాంటి వ్యాధులున్న పిల్లలకు చికిత్స అందించడం కీలకమన్నారు. ఇందుకోసం ముందుగా గుర్తించడం, చికిత్స అందించడంతో పాటు తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండడం అన్నింటికంటే ముఖ్యమైన అంశమని తెలిపారు.

కంప్యూటర్ అందజేత

కంకిపాడు, ఏప్రిల్ 5 : చదువు ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని హరివిల్లు ప్రమోటర్ సంస్థ చైర్మన్ వేములపల్లి లక్ష్మణ చౌదరి అన్నారు. మండలంలోని నెప్పల్లికి చెందిన షేక్ సుబాని కుమార్తె షేక్ పర్వానాకు రూ. 40 వేలు విలువైన ల్యాప్ ట్యాప్‌ను శుక్రవారం ఆయన అందజేశారు. టీడీపీ నెప్పల్లి అధ్యక్షుడు కొలుసు గోవిందు, భాగ్యనిరంజనరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీషుపై పట్టు సాధించాలి



ఆంగ్లభాషలో శిక్షణ పొందిన విద్యార్థులతో శిక్షకురాలు నగీనా

గన్నవరం(ఉంగుటూరు), ఏప్రిల్ 5 : జీవితంలో ఉన్నతస్థాయికి చేరాలంటే మాతృభాషా పరిజ్ఞానం పెంచుకోవడంతోపాటు ఇంగ్లీషు భాషలో మంచి పట్టు సాధించడం ఎంతో అవసరమని వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. కేసరపల్లిలోని వేములపల్లి కోదండరామయ్య ఇంటర్, డిగ్రీ కళాశాలలో నెలరోజులుగా బెంగళూరుకు చెందిన ప్రముఖ సంస్థ యునెక్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంగ్లభాషలో రాణింపు శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. అనంతరం ఇంగ్లీష్ భాషలో శిక్షణ ఇచ్చిన నగీనాను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జనసీ, సుధీర్, రాంబాబు, శ్యామల, నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వ్రతాలు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 5: స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చక్రా వధానుల సీతారామా చార్యులు వ్రత కార్యక్రమాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ట్రస్టీ కాకాని బాబు, అరుణ దంపతులు పూజా సామగ్రి అందజేశారు. కార్యక్రమాన్ని ఆలయ ట్రస్టీ తవ్వా పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం

ఉంగుటూరు, ఏప్రిల్ 5 : ఎన్నికల వేళ అక్రమంగా తరలించే మద్యం, నగదు, ఇతర బహుమతుల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్కూరు ఎస్సై ఏ. సైదిబాబు తెలిపారు. శుక్రవారం పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 15మంది వాహనచోదకులకు చలానాలు రాశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

గుణదల, ఏప్రిల్ 5 : రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందిన ఘటన రామవరప్పాడు సాయిబాబా గుడి వద్ద శుక్రవారం జరిగింది. రామవరప్పాడు బైపాస్ కాల్వకట్టపై నివాసం ఉంటున్న చిర్రా గోవిందమ్మ(78)కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె ప్రతి రోజు సాయిబాబా గుడికి వస్తుంది. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం రామవరప్పాడు వంతెన సెంటర్లో పువ్వులు తీసుకుని సాయిబాబా గుడి వద్ద రోడ్డు దాటుతుండా గన్నవరం వైపు నుంచి రామవరప్పాడు రింగ్ వైపునకు వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడమే కాకుండా వెనుకటైర్ ఆమెపై నుంచి వెళ్లడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట పోలీసులు తెలిపారు.

టీడీపీతోనే సామాజిక సాధికారత



కోడూరుపాడు ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 5 : టీడీపీ కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సాధికారత సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. కోడూరుపాడు ఎస్సీ కాలనీలో శుక్రవారం తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, సూరిబాబులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రతి ఇంటికీ కలిగే లబ్ధిగురించి వివరించారు. చిన్నం శ్రీదేవి, కొండపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, పాండురంగారావు, చందు సీతారాం, పూర్ణచంద్రరావు, శ్రవణ్, శివ, వెంటపల్లి సునీత పాల్గొన్నారు.

నేడు పెదఓగిరాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉయ్యూరు, ఏప్రిల్ 5 : పెదఓగిరాల సబ్‌స్టేషన్‌లో లైన్‌మెయింటెనెన్స్ పనులు శనివారం చేపట్టనున్నారు. గ్రామపరిధిలో గృహ వినియోగదారులకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డీఈఈ కృష్ణనాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మూడు గడ్డివాములు దగ్ధం



గన్నవరం(ఉంగుటూరు), ఏప్రిల్ 5 : గన్నవరం పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు గడ్డివాములు పూర్తిగా దగ్ధం కాగా సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగింది. బుద్ధవరం రోడ్డులో వెటర్నరీ ఆసుపత్రి సమీపంలోని ఖాళీ ప్రదేశంలో వరసా మునలయ్య, మట్టా రాంబాబు, బెజవాడ వెంకటేశ్వరరావు అనే ముగ్గురు రైతులు తమ పశువుల పశుగ్రాసం కోసం ఎకరం గడ్డి 15వేలు చొప్పున ఒక్కొక్కరు 6ఎకరాలు కొనుగోలుచేసి వరుసగా మూడు గడ్డివాములు వేశారు. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో ఒక్కసారిగా గడ్డివాముల నుంచి మంటలు చెలరేగాయి. ఒక గడ్డివామినుంచి మరో గడ్డివామికి మంటలు వ్యాపించాయి. కాల్చిన సిగరెట్‌ను ఆర్పకుండా నిర్లక్ష్యంగా పారవేయటం వల్ల ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు గన్నవరం ఫైర్ ఆఫీసర్ షేక్ జాన్ అహ్మద్ తెలిపారు.

టీడీపీతోనే ముస్లిం మైనారిటీల అభ్యున్నతి

ఉయ్యూరు, ఏప్రిల్ 5 : ముస్లింల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు పెద్దమసీదు, చిన్న మసీదుల వద్ద శుక్రవారం ముస్లింను టీడీపీ నాయకులు కలసి మద్దతు కోరారు. మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అబ్బుతుల్లా, నగర సాధికార కన్వీనర్ జంపన శ్రీనివాస్, ఉయ్యూరు చైర్మన్ వి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుర్నాధరావు, అబ్దుల్ ఖుద్దూస్, అప్పలనాయుడు, జనసేన నాయకులు కోటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వీరమ్మతల్లి ఆలయంలో పూజలు


టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పెనమలూరు అభ్యర్థి బోడె ప్రసాద్ శుక్రవారం వీరమ్మతల్లి ఆలయంలో పూజలు చేశారు. ఉయ్యూరు మండలం కాటూరులో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు వీరమ్మ ఆలయానికి పార్టీ నాయకులతో కలసి చేరుకుని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆయనకు సాదరస్వాగతం పలికి అమ్మవారికి పూజలు జరిపించారు. పూజ అనంతరం టీడీపీ, జనసేన నాయకులు బోడె ప్రసాద్‌తో కలసి కాటూరు ఊరేగింపుగా తరలి వెళ్లారు.

సాయిపురంలో ప్రచారం

వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక అధోగతి పాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకు వచ్చి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయవలసిన సమయం ఆసన్నమైందని పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోడె ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారాన్ని తొలుత సాయిపురం నుంచి శుక్రవారం కూటమి నాయకులు ప్రారంభించారు. జనసేన నాయకుడు ఎం రాజా, సర్పంచ్ జాన్‌బాషా, బబర్లపూడి సర్పంచ్ సూరపనేని ప్రసాద్, కుటుంబరావు, కొండా ప్రవీణ్, జయదేవ్, దండమూడి చౌదరి, సంగెపు రంగారావు పాల్గొన్నారు.

రాజయోగ హోమం

వణుకూరు (కంకిపాడు) : తన గెలుపు కోసం నియోజకవర్గ ప్రజలు చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని వణుకూరు గ్రామ శివాలయంలో సుంకర రమేష్ అధ్వర్యంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, హేమ దంపతులు రాజయోగం హోమం నిర్వహించారు. వీడికిటి శ్రీనివాసరావు, కోయా ఆనంద్, ఉయ్యూరు మహేష్, వల్లే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




వణుకూరులో బోడె హేమ ప్రచారం

బోడెను ఆదరించండి

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే బోడె ప్రసాద్‌ను ప్రజలు ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి హేమ అన్నారు. వణుకూరులో శుక్రవారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, కాసరనేని మురళి, సుంకర రమేష్, నరసింహారావు, బడుగు సాంబశివరావు, కాసరనేని రాము, పులి విజయ్, వణుకూరు నరేష్, విజయ్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	290
చికెన్ స్కిన్‌లెస్	300

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.03

మహిళపై గొడ్డలితో దాడి

పామర్రు : రైతు బజారులో కూరగాయలు విక్రయించే మహిళపై ఒక వ్యక్తి గొడ్డలితో దాడి చేశాడు. గాయపడిన ఆమె విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతోంది. రైతు బజారులో వారం రోజుల కిందట గాంధీనగర్‌కు చెందిన నూతక్కి వీరాంజనేయులు (50) ఆకుకూరలు విక్రయించే యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. మిగిలిన దుకాణదారులు అతడిని పోలీసులకు అప్పగించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన వీరాంజనేయులు తనపై పోలీసులకు సాక్ష్యం చెబుతావా అంటూ మట్టా లక్ష్మిపై దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన లక్ష్మిని 108 ద్వారా బందరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతోంది. బాధితురాలి కుమారుడు ఉమామహేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.


ఒద్దుల మెరకలో వృద్ధురాలితో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము


46వ డివిజన్‌లో కొల్లు రవీంద్ర ప్రచారం


కంకటావలో కాగిత కృష్ణప్రసాద్ ప్రచారం


నాచుగుంటలో దళిత తేజం కార్యక్రమంలో టీడీపీ నాయకులు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము

నందివాడ, ఏప్రిల్ 5 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని గుడివాడ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. ఒద్దులమెరకలో ఆయన బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులను ఆత్మీయంగా పలుకరించారు. రాము మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలన అరాచకంగా సాగిందని, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. ఈ టీడీపీ నాయకులు దానేటి సన్యాసిరావు, పెద్దిబోయిన సాంబశివరావు, కొలుసు ఏసుబాబు, రమేష్, ప్రసాద్, శ్రీనివాసరావు, రామయ్య, అంజనేయులు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మచిలీపట్నం టౌన్ : ప్రజలకిచ్చిన హామీలన్నీ జగన్‌రెడ్డి అటకెక్కించారని, జగన్‌రెడ్డిని ప్రజలు అటకెక్కించేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం 46వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికీ పర్యటించారు. చంద్రబాబు ప్రజలకిచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గండికోట వీరాంజనేయులు, అళ్ళ శారద, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పెడన : నియంత పాలన సాగిస్తున్న జగన్‌ను ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలన్న దృఢ నిశ్చయంతో ప్రజలు ఉన్నారని కూటమి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. గూడూరు మండలం కంకటావ గ్రామంలో శుక్రవారం కూడా ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. పోతన స్వామి, మోహనరావు, కానగాని శ్రీనివాసరావు, తలుపుల కృష్ణ, పల్లెపోగు లక్ష్మి, వడమట గోపీచంద్, కాట్రగడ్డ కృష్ణ, కాయన సోమయ్య, సిరివెళ్ళ శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

నాచుగుంటలో దళితతేజం

బంటుమిల్లి : వైసీపి ప్రభుత్వం దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తుందని పెడన నియోజకవర్గ టీడీపీ దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత తేజం కార్యక్రమంలో భాగంగా మండలంలో నాచుగుంట, లేళ్ళ గూడెం, అర్తమూరు దళితవాడ, పల్లికొండవారిమోడి, ఆముదాలపల్లి, సాతులూరు, మణిమేశ్వరం మున్నగు గ్రామాల దళితవాడల్లో పర్యటించి సూపర్ సిక్స్ పథకాలు వివరించి ఓట్లను అభ్యర్థించారు. టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు గోపు నాగబాబు, ఆకునూరి రత్నకుమార్, నందిగామ సర్పంచ్ బొడ్డు చినబాబు, భూపతి రమేష్, కమ్మగంటి వెంకటేశ్వరరావు, రాజు, దాసరి ఏడుకొండలు, కొనాల రమేష్, తెనాలి సుదాకర్, గరికిముక్కు అనంద్, బేతల స్వామి, గుంటూరు వెంకటరత్నం, కేఎస్‌జేవి ప్రసాద్, గొట్రు ప్రభాకర్, బాలఏసు, ప్రకాష్, భూపతి చంటి, జంగం సతీష్, భూపతి రవికుమార్, కొనాల స్వామి పాల్గొన్నారు.

మల్లంపూడిలో కాగిత శిరీష ప్రచారం

బంటుమిల్లి : వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పెడన టీడీపీ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సతీమణి కాగిత శిరీష అన్నారు. మల్లంపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూనవరెడ్డి వీరబాబు, బొర్రా కాశీ, రేవు శ్రీనివాసరావు, దాసరి కరుణ జ్యోతి, లంక గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ యూత్ నాయకుడు టీడీపీలో చేరిక

గుడివాడ : తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. వైసీపీ యూత్ నాయకుడు మడకా అరవింద్ సారథ్యంలో బేతవోలులో యువత పెద్ద ఎత్తున వెనిగండ్ల రాము అధ్వర్యంలో టీడీపీలో చేరారు. వెనిగండ్ల పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తొలుత యవత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబ్జీ, దింట్యాల రాంబాబు, పోలాసి ఉమా, పంద్రాజు సాంబశివరావు, సునీల్, సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు, నందు పవన్, బీజెపి నాయకులు ఎర్రపోతు అర్జున్, స్థానిక నాయకులు విశ్వనాథ్, సూర్యనారాయణ, రెడ్డి షణ్ముఖ్, శొంఠి రామకృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 5 : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి భారతదేశ తొలి ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేమని ఇన్‌చార్జి కలెక్టర్, జేసీ గీతాంజలి శర్మ అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయం వద్ద జగ్జీవన్ చిత్రపటానికి ఏఎస్పీ జి.వెంకటేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ ఎస్‌వీడీ ప్రసాద్ నివాళులర్పించారు. గుప్తాసెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కొల్లు రవీంద్ర, తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువరాజు, గుమ్మడి విద్యాసాగర్, వసంతకుమారి, అనిత, జనసేన నాయకులు మాదివాడ రాము పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉడుముల బుజ్జి, కర్రి మహేష్, వేముల వెంకటేశ్వరరావు, కూనపరెడ్డి ప్రసాద్ నివాళులర్పించారు. **గుడివాడ :** గుడ్‌మెన్‌పేటలోజగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, పొంగులేటి జయరాజు, అత్రాటి సాల్మన్, సైమన్, వేల్పుల నాగబాబు, తాళ్ళూరి ప్రశాంత్ నివాళ్ళులర్పించారు. ప్రజావేదికలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు, దింట్యాల రాంబాబు, వాసే మురళీ, కొడాలి రామరాజు, కంచర్ల సుధాకర్, దాసు శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. **గుడివాడ రూరల్ :** దొండపాడులో మాజీ జడ్పీటీసీ కాటూరి జాన్ శ్యామ్యూల్ అధ్వర్యంలో, బొమ్ములూరులో మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ అధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. **పామర్రు :** జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, టీడీపీ అభ్యర్థి వర్లకుమార్ రాజా, జనసేన నియోజవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, కాంగ్రెస్ అభ్యర్థి డి.వై. దాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాడిశెట్టి సాంబశివరావు తదితరులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రభుత్వ కార్యాల్లో ఉన్నతాధికారులు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. **గుడ్లవల్లేరు :** అంబేద్కర్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మండల టీడీపీ అధ్యక్షుడు కొనరాజు బాపయ్య చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండు, ప్రభాకర రావు, త్యాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** యలమర్రులో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడుచలసాని రమేష్ చౌదరి, సూరపనేని వెంకట సత్యనారాయణ, చిలక అంజనేయులు, మనిముక్క రాంబాబు, చప్పిడి కిషోర్ పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందె శ్రీరామమూర్తి అధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. దిడ్ల వీర రాఘవులు, మద్దాల కోటేశ్వరమ్మ పాల్గొన్నారు. **నాగాయలంక :** ని టీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల అధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. లకనం నాగాంజనేయులు, మంచాల తిరుపతి వరప్రసాద్, తానంకి పోతురాజు, శంకర్, సుదర్శన్, తానంకి చంటి, కనగాల శ్యామ్, గాజులేటి మధుబాబు, కనగాల జనార్దన్ రావు, కనగాల సపుబ్బారావు, కైతేపల్లి నాగయ్య తదిరతులు పాల్గొన్నారు. **మోపిదేవి :** పెదప్రోలు చైతన్య నగర్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. మోపిదేవి వంచాయతీ శివారు బోడగుంటలో జగ్జీవన్ రామ్ యువత అధ్వర్యంలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. మద్దాల వెంకటేశ్వరరావు, కొల్లూరు అప్పారావు, కుంపటి వెంకటేశ్వరరావు ఉన్నారు. **చల్లపల్లి :** జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్ అన్నారు. రామానగరం దళితవాడ వద్ద జగ్జీవన్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లపల్లి దళితవాడ వద్ద మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ సువర్ణరాజు, కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా, కొల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ బి.సుమతి నివాళులర్పించారు. ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు పి.కిరణ్, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.మంగళాపురంలో జరిగిన జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎన్నారై గుంటుపల్లి నరేన్, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, సర్పంచ్ దొక్కు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు నూకల వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్‌పర్సన్ పేరం నాగిరెడ్డి, మాజీ డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, పరుచూరి కమలాకరరావు, రావెళ్ల విజయ్, కొల్లూరి సతీష్, దిరిశం వెంకట్రావ్, కొమ్ముకూరి రాజశేఖర్, జుజ్జువరపు బాగ్యారావు పాల్గొన్నారు. **మేడూరు(పమిడిముక్కల):** మేడూరు శివారు ముత్రాసిపాలెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టీడీపీ అభ్యర్థి కుమార్ రాజా నివాళులర్పించారు. కొల్లూరి బాబ్జి, శంకరరావు, రాజులపాటి శ్రీనివాసరావు, ఎం వెంకట నరేంద్ర, సుబ్రమణ్యం, గుర్విందపల్లి శ్రీనివాసరావు, వరసా సెల్వీబాబు పాల్గొన్నారు. **ఘంటసాల :** పెద్దగూడెంలో జై జీవన్ యూత్ అధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాలా సోమేశ్వరరావు, దిరిశం పిచ్చేశ్వరరావు, కొడాలి భక్త్ పాల్, కొడాలి భక్త్ విజయ్, దిరిశం బాలకోటయ్య పాల్గొన్నారు. విరుద్రవరంలో బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జ యంతి వేడుకలు జరిగాయి. తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ తదితరులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచ్‌లు వెనిగళ్ళ రామకృష్ణ ప్రసాద్, బాణావత్ వెంకటేశ్వరమ్మ, గొర్రెపాటి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, అంబటి వెంకటేశ్వరరావు, బాపయ్య, తుమ్మల రత్నగిరిరావు, డేవిడ్, కొడాలి నాని, చింతయ్య పాల్గొన్నారు. **కూచిపూడి :** మొవ్వ, కూచిపూడి, చినముత్తేవి, వేములమడ, కుంపటివానిగూడెం, కోసూరు, కాజ, భట్లపెనుమర్రు తదితర గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, టీడీపీ అభ్యర్థి కుమార్‌రాజా, మాజీ ఎమ్మెల్యే డివై.దాస్ పాల్గొన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర, నన్నపనేని వీరేంద్ర, రామలింగేశ్వరరావు, పూర్ణచంద్రరావు, తాతినేని లక్ష్మీదాస్, దళిత నేతలు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జేసీ గీతాంజలి శర్మ, ఏఎస్పీలు


గుడివాడలో..


పెద్దగూడెంలో

టిడ్కో ఇళ్ల రుణాలు రద్దు చేయాలి



గుడివాడ : టిడ్కో లబ్ధిదారులను రుణవిముక్తులను చేయాలని, ప్రతి బ్లాక్ వద్ద ఉప్పునీటి బోరు వేసి ట్యాంకులకు కనెక్షన్ ఇవ్వాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మల్లాయిపాలెం పరిధిలోని టిడ్కో గృహ సముదాయము వద్ద శుక్రవారం రాత్రి ధర్నా నిర్వహించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షకార్యదర్శులు సంగమ్మ, అరుణ మాట్లాడుతూ బ్యాంకులు నోటీసులిస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. బ్యాంకు రుణాల మాఫీకి పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు శివరాంప్రసాద్, పార్వతి, సుబ్రహ్మణ్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం



చల్లపల్లి : నారాయణరావు నగర్ కాలనీలో ముస్లిం శ్మశాన వాటిక (ఖబరస్థాన్) అభివృద్ధికి దాతలు సహకరించాలని మసీదు కమిటీ పెద్దలు విజ్ఞప్తి చేశారు. కాలనీలోని చిల్లలవాగు పక్కన 80 సెంట్ల శ్మశాన వాటిక స్థలానికి ప్రహరీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ప్రహరీ నిర్మాణం, వజూఖానా, విద్యుత్ సదుపాయం, మో టార్ ఏర్పాటు, నమాజు షెడ్డు, సిమెంటు రోడ్డు, కాలనీ నుంచి శ్మశానవాటిక వరకూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. దాతలు తమవంతు సహాయం అందించాలని కోరారు. కమిటీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబూ సయ్యద్ షరీఫ్, కార్యదర్శి సయ్యద్ మతీన్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులకు ముస్లింల నిరసన


మత గురువు మౌలానా మీర్జా ఇబ్రహీం అలీ ఇస్ఫహానీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని నిరసన ప్రదర్శన చేశారు.

అలీనఖీపాలెం(పమిడిముక్కల) : పాలస్తీనాపై ఇజ్రాయిల్ అరాచక దాడులు వెంటనే నిలిపివేయాలని, యూదుల కబ్జాలో ఉన్న మసీదు అల్ అక్సాను ముస్లింలకు అప్పగించాలని కోరుతూ అలీనఖీపాలెంలో ముస్లింలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నమాజు అనంతరం

రాక్షస కళ పుస్తకావిష్కరణ

అవనిగడ్డ, ఏప్రిల్ 5 : అశ్వారావుపాలెం గ్రామానికి చెందిన సనకా వెంకట సుధీర్ రచించిన 'రాక్షస కళ' పుస్తకాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం అవనిగడ్డలో ఆవిష్కరించారు. రచయిత సనకా వెంకట సుధీర్ మాట్లాడుతూ నేటి కాలంలో రాజకీయ పరిస్థితులు, కుట్రలు, కుతంత్రాలు, వాటిని ఛేదించే విధానాలు రాయడం జరిగిందన్నారు. మండలి బుద్ధప్రసాద్ తన పుస్తకంలో ముందు మాట రాయడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. మండలి వెంకట్రామ్, యానం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, భోగాది శివ విష్ణువర్ధన్, ఉక్కా శ్రీనివాసరావు తదిరతులు పాల్గొన్నారు.

శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

అవనిగడ్డ రూరల్ : వేకనూరులో ఎర్రంశెట్టి రామాంజనేయులు నిర్మించిన శివాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. సదాశివ లింగం, మహానంది విగ్రహాలను ఎర్రంశెట్టి బసవయ్య - పద్మావతి దంపతులు ప్రతిష్ఠించారు. తొలుత రుత్వికులు శాంతి హోమం, ప్రతిష్ఠా పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శేరు సాగర్‌కు గురు పట్టాభిషేకం

నాగాయలంక : ఎదురుమొండి శివారు ఏసుపురం గ్రామానికి చెందిన శేరు సాగర్‌కి ఆర్‌సీఎం చర్చిలో గురు పట్టాభిషేకం నిర్వహించారు. విజయవాడ ఆర్‌సీఎం చర్చి అగ్ర పీఠాధిపతులు డాక్టర్ తెగలతోటి జోసెఫ్ రాజారావు దివ్య బలిపూజ చేసి అనంతరం శేరుసాగర్‌కి గురు పట్టాభిషేకాని నిర్వహించి, ఆశీర్వదించారు. విశ్వాసులు కీర్తనలను ఆలపించారు.

మొబైల్ టాయిలెట్ ఏర్పాటు

మచిలీపట్నం టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయానికి వెళ్లే విద్యార్థుల సౌకర్యార్థం కాలేఖాన్‌పేట మురుగు కాల్వ వద్ద మొబైల్ టాయిలెట్‌ను కమిషనర్ బాపిరాజు ఏర్పాటు చేశారు. కమిషనర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సంగీత పీఠం స్వర్ణోత్సవాలు 9 నుంచి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 5 : త్యాగరాజ సంగీత విద్యాపీఠం స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసుల సంగీత కచేరీలు ఏర్పాటు చేసినట్లు పీఠం ఉపాధ్యక్షుడు సింగరాజు గోవర్ధన్ తెలిపారు. ఉగాది సందర్భంగా ఈనెల 9వ తేదీన వాగ్గేయకార కీర్తనలను సింగరాజు కల్యాణి, విజయలక్ష్మి, కాశీపట్నపు ఉమ గానం చేస్తారన్నారు. గుంటూరు ద్రోణేంద్రకుమార్ వేణుగానం చేస్తారన్నారు. శిష్ట్లు ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ వయోలినిస్టు గండూరి శ్రీనివాసమూర్తికి ఈనెల 10వ తేదీన ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. గండూరి నాగేశ్వరశర్మ గాత్ర కచేరీ, డి.వి. మోహనకృష్ణ గాత్ర కచేరీ ఏర్పాటు చేశామన్నారు.

వైభవంగా మహాకుంభాభిషేకం

పెడన : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శుక్రవారం మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ద్విశతాధిక ప్రతిష్ఠాచార్య స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ పర్యవేక్షణలో 25 మంది రుత్విక్కులు అత్యంత భక్తిశ్రద్ధలతో మహాకుంభాభిషేకం నిర్వహించారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ కొల్లూరి చిన్నా, ఆత్మకూరి సురేష్, మామిడి ప్రసాద్, కొల్లూరి రాధాకృష్ణ, చిట్టూరి పశుపతినాథ్‌బాబు, కోడూరి రమేష్, సన్నిధి నాగసాయి, కల్లివర ప్రదీప్, తాడేపల్లి కృష్ణప్రసాద్, కొల్లూరి రాజా తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

లక్ష్మీ ప్రసన్నకు వెంకట్రామ్ నివాళి

కోడూరు : టీడీపీ నాయకులు మేడా శివాజీ కుమార్తె మేడా లక్ష్మీ ప్రసన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో గురువారం మృతి చెందింది. జనసేన నేత మండలి వెంకట్రామ్ లక్ష్మీప్రసన్న భౌతికకాయాన్ని శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. కోడూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆరజా రాఘవ కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



విద్యావికాస్‌లో గ్రాడ్యుయేషన్ డే

గుడివాడ : విద్యావికాస్ బ్లూమ్స్‌లో యూకేజీ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావు చిన్నారులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు సాయం

మచిలీపట్నం టౌన్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న బాలికల హాస్టల్‌కు హసీంబేగ్ సేమ్యా డ్రై ఫ్రూట్స్ అందజేశారు. కేడీటీ ట్రస్టు కార్యదర్శి నాగేశ్వరరావు బియ్యం, వంటనూనెలు అందజేశారు. మానవత అధ్యక్షుడు పిసాయి కృష్ణప్రసాద్, పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తలశిల దామోదర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

అష్టలక్ష్మి ఆలయంలో విశేష పూజలు

గుడివాడ రూరల్ : చిన ఎరుకపాడు అష్టలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చనలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సచ్చిదానంద జ్ఞాన బోధ సభ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

కౌతవరం జడ్పీలో వృత్తి విద్యాకోర్సులు

గుడ్లవల్లేరు : కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించనున్నట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మావతి తెలిపారు.